APTEL/2009/29308

స్నేహిత
# ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

20-04-2026
సోమవారం
హైదరాబాద్
సంపుటి: 17 । సంచిక: 177
పేజీలు: 04 । వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్

FOLLOW:
https://epaper.expresstelugudaily.com



నేడే విడుదల

# నేడు మేడిగడ్డకు ముఖ్యమంత్రి





## నేడు కాళేశ్వరం ప్రాజెక్టును పరిశీలించనున్న ముఖ్యమంత్రి

- కాటారం మండలం నస్తూరుపల్లిలో బహిరంగ సభ
- రెండో విడత రైతు భరోసా నిధులు విడుదల
- సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లపైనా సమీక్ష
- సీఎం పర్యటన నేపథ్యంలో హైఅలర్ట్
- భూపాలపల్లి జిల్లాలో పోలీసుల భారీ ఏర్పాట్లు

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:**

తెలంగాణ రాజకీయాల్లో కాళేశ్వరం అంశం మళ్ళీ మంటలు రేపుతోంది. ప్రాజెక్టు అంశం కాంగ్రెస్.. బీఆర్ఎస్ పార్టీల మధ్య రాజకీయ అస్త్రంగా మారుతోంది. పోటాపోటీగా అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రాజెక్టు సందర్శనకు సిద్ధమవడం హాట్ టాపిక్‌గా మారుతోంది. రెండు రోజుల కింద బీఆర్ఎస్ నేతల బృందం కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించింది. దురుద్దేశంతోనే బీఆర్ఎస్‌పై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ప్రభుత్వంపై నేతలు మండిపడ్డారు. ఈక్రమంలోనే



నేడు (సోమవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను

మిగతా 2లో...

## గ్యాస్ కొరతలేదు



- 24 గంటల్లో 53.5 లక్షల సిలిండర్ల డెలివరీ
- పశ్చిమాసియా ఉద్రిక్తతల మధ్య కూడా సజావుగా సరఫరా
- ఆన్ లైన్ బుకింగ్స్, డెలివరీలపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ
- బ్లాక్ మార్కెట్ నివారణకు ప్రత్యేక చర్యలు
- కేంద్ర పెట్రోలియం శాఖ స్పష్టీకరణ
- ప్రజలు ఆందోళన చెందవద్దని పిలుపు

2

బాణసంచా

## ఫ్యాక్టరీలో పేలుడు

- 22 మంది మృతి.. మరికొంతమంది పరిస్థితి విషమం
- తమిళనాడు విరుదునగర్ జిల్లాలో దుర్ఘటన
- పేలుడు ధాటికి 10 కి.మీ పరిధిలో ప్రకంపనలు
- ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి..
- బాధిత కుటుంబాలకు రాష్ట్రపతి ముర్ము, ప్రధాని సానుభూతి



2



## ఆ ఇద్దరికీ అవకాశం ఇవ్వండి

- కోదండరాం, అజారుద్దీన్ పేర్లు ఆమోదించండి
- గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిసిన రేవంత్‌రెడ్డి
- ఇద్దరు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లు ఆమోదించాలని విన్నపం
- ఏ సభలో సభ్యుడు కానప్పటికీ మంత్రిగా కొనసాగుతున్న అజారుద్దీన్

2

## నేడు జగిత్యాలలో బీఆర్ఎస్ సభ

### హాజరుకానున్న పార్టీ అధినేత కేసీఆర్

గులాబీ పార్టీలో చేరనున్న జీవన్ రెడ్డి.. సభ ఏర్పాట్లను పరిశీలించిన తలసాని



2

## జాగృతిలో చేరండి

- బూర్జువా పార్టీలను వీడండి
- ఉద్యమకారులంతా ఒక్కతాటిపైకి రావాలి
- ఆదివాసీ హక్కులను హరిస్తున్న కేంద్రం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- తెలంగాణ జాగృతిలో చేరిన బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు
- కవితను ముఖ్యమంత్రి చేస్తాం : బాపూరావు

2

విలేకరులు కావలెను

స్నేహిత ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
expresstelugudaily.com

Contacts
తెలంగాణ
95500 21491

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో

ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మండల రిపోర్టర్లు, యాడ్స్ ఏజెంట్స్ వెంటనే కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు..

# నేడు మేడిగడ్డకు ముఖ్యమంత్రి

(మొదటిపేజీ తరువాయి)

పరిశీలించేందుకు వస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. సీఎంతో పాటు మంత్రుల బృందం కూడా హాజరుకాన్నారు. ఇందులో భాగంగా కాటారం మండలంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. కాగా అదే రోజు జగిత్యాలలో కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించనుండటంతో అందరి దృష్టి ఈ రెండు సభలపైనే పడింది.



**సీఎం పర్యటన షెడ్యూల్ ఖరారు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఏప్రిల్ 20 (సోమవారం) ఆయన జిల్లాలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 1:45 గంటలకు నివాసం నుండి బేగంపేట్ విమానాశ్రయానికి బయలుదేరనున్న సీఎం, మధ్యాహ్నం 2 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరుతారు. మధ్యాహ్నం 3 గంటలకు కాళేశ్వరం ఆలయం హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 3:05 నుంచి 3:25 గంటల వరకు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరస్వామి దర్శనం చేసుకొని ఆలయంలో భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 3:30 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 3:45 గంటలకు మహదేవ్ పూర్ మండలంలోని మేడిగడ్డకు చేరుకుంటారు. మధ్యాహ్నం 3:45 నుంచి 4:30 వరకు మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తారు. సాయంత్రం 4:35 నుంచి 5:30 వరకు అంబటపల్లి గెస్ట్ హౌస్‌లో సాగునీటిశాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. సాయంత్రం 5:35 నుంచి 6 గంటల వరకు మీడియా సమావేశంలో పాల్గొంటారు. అనంతరం మేడిగడ్డ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి, 6:30 గంటలకు కాటారం మండలం నస్తూరుపల్లికి చేరుకుంటారు. అక్కడ సాయంత్రం 6:30 నుంచి 7:45 వరకు ప్రజా సభలో పాల్గొని రైతు భరోసా పథకాన్ని ప్రారంభిస్తారు. తర్వాత రాత్రి 7:45 గంటలకు నస్తూరుపల్లి నుంచి బయలుదేరి, రాత్రి 11:15 గంటలకు హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసానికి చేరుకుంటారు. సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**పుష్కర ఏర్పాట్లపైనా సమీక్ష**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకమైన కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. సరిగ్గా 2023 ఎన్నికల సమయంలో ప్రాజెక్టులోని కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంతో.. కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ ప్రభుత్వం భారీ అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఇప్పటికీ తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలను బీఆర్ఎస్ ఖండిస్తోంది. అదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. విచారణ జరిపి ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక అందించింది. అయితే ఈ కమిషన్ ఏర్పాటు, అది సమర్పించిన నివేదికపై బీఆర్ఎస్ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేయగా.. దానికి సంబంధించిన తుది తీర్పు త్వరలోనే వెల్లడి కానుంది. ఈనేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈనెల 20వ తేదీన కాళేశ్వరంలో పర్యటించనున్నట్లు ప్రకటించారు. గతంలో కుంగిపోయిన ఈ మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన.. పియర్లను పరిశీలించి.. పునరుద్ధరణ పనుల పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులతో చర్చించనున్నారు. అదే సమయంలో కాళేశ్వరం పరిధిలోని గోదావరి నది వద్ద నిర్వహించినున్న సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లపైనా సమీక్ష చేయనున్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేయనున్నారు.



## నేడు జగిత్యాలలో బీఆర్ఎస్ సభ

**జగిత్యాల, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** జగిత్యాల లో సోమవారం బీఆర్ఎస్ భారీ బహిరంగ సభనిర్వహించనున్నది. దీనికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరుకానున్నారు. ఆయన సమ క్షంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్లో చేరనున్నారు. ఈ సభకోసం జగిత్యాల చుట్టూ ఐదు నియోజకవర్గాలకు పార్టీ హైకమాండ్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలను ఇన్చార్జిలుగా నియమించి జన సమీకరణ, సభఏర్పాట్ల బాధ్యతలను అప్పగించింది. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఏర్పాట్లను పరిశీలిం చేందుకు ఆదివారం జగిత్యాలలో పర్యటించారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ జడ్పీ చైర్పర్సన్ వసంత ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరంతా సభా ప్రాంగణాన్ని పరిశీలించి ఏర్పాట్లపై ఆరా తీశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సభసజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తలసాని

**జీవన్ రెడ్డి ఉన్న ఫొటోలు ఉన్న ఫ్లెక్సీని చింపేసిన బీఆర్ఎస్ శ్రేణులు**

స్థానిక నాయకులకు సూచించారు. సుమారు లక్ష మంది హాజరయ్యే ఈ సభకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఇదిలా ఉండగా, బీఆర్ఎస్ బహిరంగ సభ నేపథ్యం లో జగిత్యాల పట్టణం గులాబీ జెండాలు, కటౌట్లు, ఫ్లెక్సీలతో నిండిపోయింది. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హెలికాప్టర్లో సాయంత్రం 4.30 గంటల సమయంలో జగిత్యాల బీఆర్ఎస్ పార్టీ కా ర్యాలయానికి చేరుకోనున్నారు. అనంతరం అక్కడి నుంచి సాయంత్రం 5.30 గంటలకు బహిరంగ సభకు హాజరుకానున్నారు. జగిత్యాల ఓల్డ్ బస్టాండ్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అనుచరుల మధ్య ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ జెండాల కోసం జీవన్ రెడ్డి నివాసానికి వెళ్తే జెండాలు ఇవ్వలేదని కా ర్యకర్తలు ఆగ్రహానికి లోనరయ్యారు. ఈ క్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన జీవన్ రెడ్డి, కేసీఆర్ ఫొటోలు ఉన్న ఫ్లెక్సీలను బీఆర్ఎస్ శ్రేణులు చింపేశారు. ఫ్లెక్సీ లు చింపడాన్ని నిరసిస్తూ జీవన్ రెడ్డి అభిమానులు ఘ ట నా స్థలంలోనే ధర్నాకు దిగారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెల కొన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.

## నేడే విడుదల

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం పర్యటించనున్నారు. నేడు మధ్యాహ్నం శ్రీకాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకోనున్న సీఎం కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ చేయనున్నారు. కాళేశ్వరం ఆలయం నుంచి మేడిగడ్డకు చేరుకోనున్న సీఎం మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించనున్నారు. మేడిగడ్డ వద్ద అధికారులతో సమీక్ష నిర్వహించి మీడియాతో మాట్లాడతారు. మేడిగడ్డ కాటారం మండలం నస్తురపల్లిలో సభకు చేరుకోనున్న సీఎం బహిరంగ సభ వేదిక పైనుంచి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారు. బటన్ నొక్కి నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదును జమ చేయనున్నారు. రెండో విడత నిధుల విడుదల ద్వారా రాష్ట్రంలోని మెజారిటీ రైతులకు లబ్ధి చేకూరనుంది. ప్రతి ఎకరానికి రూ. 6,000 చొప్పున పెట్టుబడి సాయం అందనుంది. ఈ విడతలో 45,11,947 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.50 కోట్ల ఎకరాలకు ఈ సాయం వర్తించనుంది. ప్రభుత్వం రైతు భరోసా కోసం భారీగా నిధులను వెచ్చిస్తోంది. దీనికి సంబంధించిన గణాంకాలు కింది విధంగా ఉన్నాయి. ఇప్పటికే ప్రభుత్వం రూ. 3,590 కోట్లను రైతుల ఖాతాల్లో సక్సెస్‌ఫుల్‌గా జమ చేసింది. 20వ తేదీన రూ. 5,653 కోట్లు జమ కానున్నాయి. మొత్తం 73 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుంది. మిగిలిన రైతుల కోసం మూడో విడత నిధులను విడుదల చేయడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించింది. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో ఈ నగదు అందడం వల్ల రైతన్నలకు వడ్డీ వ్యాపారుల భారం తప్పుతుంది. నిధులు సకాలంలో అందడం వల్ల అన్నదాతలు సాగు పనులను వేగవంతం చేసే అవకాశం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చే క్రమంలో రైతు భరోసా నిధుల విడుదలకు ప్రాధాన్యం ఇస్తోంది. కాటారం సభ వేదికగా జరగనున్న ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యవసాయ రంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపనుంది.

## ఆ ఇద్దరికీ అవకాశం ఇవ్వండి

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** పెండింగ్‌లో ఉన్న ఇద్దరు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లు ఆమోదించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లాను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రొఫెసర్.కోదండరామ్, అజారుద్దీన్ పేర్లు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. ఏ సభలో సభ్యుడు కానప్పటికీ మంత్రిగా అజారుద్దీన్ కొనసాగుతున్నారు. ఆయన మంత్రి పదవి చేపట్టి ఈ నెలాఖరుకు ఆరు నెలలు పూర్తి కానుంది. 6 మాసాల్లోపు ఏదో ఒక సభలో సభ్యుడిగా ఉండాల్సిన అవసరం ఉంది. గవర్నర్ ఆమోదించకపోతే ఈ నెల 30 తర్వాత అజారుద్దీన్ పదవి కోల్పోయే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే గవర్నర్‌ను సీఎం కలిసినట్లుగా తెలిసింది. దీంతో పాటు విద్యారంగానికి సంబంధించి పలు అంశాలు వారి మధ్య చర్చకు వచ్చినట్లుగా ముఖ్యమంత్రి కార్యాలయం ఎక్స్‌లో పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును పట్టి పిడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అంతం చేయడమే లక్ష్యంగా లోక్‌భవన్‌లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. తెలంగాణ యువతను,విద్యా వ్యవస్థను మాదకద్రవ్యాల బారి నుంచి రక్షించేందుకు ప్రభుత్వం, లోక్ భవన్ కలిసి కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. దాదాపు గంటకు పైగా సాగిన ఈ సమావేశంలో గవర్నర్ పలు నిర్మాణాత్మక సూచనలు చేశారని ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించింది. విద్యార్థులు విద్యాసంస్థల్లో అడుగుపెట్టే తొలి రోజే డ్రగ్స్‌కు వ్యతిరేకంగా దృఢ నిశ్చయంతో ఉండాలని గవర్నర్ సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్ పొందే సమయంలోనే 'మేము మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటాం వాటిని ప్రోత్సహించం' అని విద్యార్థుల నుంచి అధికారికంగా ప్రమాణ పత్రం తీసుకోవాలని సూచించారు. విద్యాసంస్థల్లో కేవలం చదువు మాత్రమే కాకుండా, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై నిరంతరం అవగాహన కల్పించాలని, విద్యార్థులతో సామూహిక ప్రమాణాలు చేయించాలని సీఎం రేవంత్ రెడ్డికి గవర్నర్ సూచించారు. మాదకద్రవ్యాల నివారణపై రాష్ట్రస్థాయిలో చైతన్యం తీసుకురావడానికి జూన్ 12న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో గవర్నర్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించనుంది. ఈ సభ ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు, యువతకు డ్రగ్స్ లేని సమాజం ప్రాముఖ్యతను వివరించనున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలపై రేవంత్ రెడ్డితో గవర్నర్ చర్చించారు. కేవలం డ్రగ్స్ అంశమే కాకుండా, రాష్ట్రంలోని విద్యా రంగంలో మౌలిక వసతులు, యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న విద్యావేత్తల పోస్టులు, ఉన్నత విద్యా ప్రమాణాల మెరుగుదలపై భేటీలో చర్చకు వచ్చినట్లుగా తెలిసింది. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా విద్యా సంస్థల పనితీరు ఉండాలని పేర్కొన్నారు. గవర్నర్ చేసిన ప్రతిపాదనల పట్ల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. ఆయన సూచించిన విధంగా అడ్మిషన్ల సమయంలో అఫిడవిట్లు తీసుకోవడం, విద్యార్థులతో ప్రమాణం చేయించడం వంటి అంశాలను తక్షణమే అమలు చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జూన్ 12న జరగబోయే కార్యక్రమానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## గ్యాస్ కొరతలేదు

**నేషనల్ డెస్క్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** దేశంలో గ్యాస్ కొరత లేదని కేంద్ర పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో వస్తున్న ఊహాగానాలను ఖండిస్తూ గ్యాస్ సరఫరా దేశవ్యాప్తంగా సజావుగా కొనసాగుతోందని తెలిపింది. గడచిన 24 గంటల్లోనే దేశవ్యాప్తంగా 53.5 లక్షల గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేసినట్లు కేంద్రం వెల్లడించింది. ఇది రికార్డు స్థాయిలో జరిగిన బుకింగ్స్, సరఫరా అని పేర్కొంది. ఎక్కడా కూడా స్టాక్ పూర్తయినట్లు నివేదికలు లేవని స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో గత కొన్ని వారాలుగా ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. హార్మూజ్ జలసంధి మూసివేతతో ప్రపంచవ్యాప్తంగా చమురు, గ్యాస్ సరఫరాపై ప్రభావం పడినప్పటికీ, భారత్‌లో మాత్రం ఎలాంటి అంతరాయం లేదని కేంద్రం పేర్కొంది. ఇటీవల కొంతమంది గ్యాస్ కొరత ఉందనే ప్రచారం నేపథ్యంలో హోటళ్లు, రెస్టారెంట్లు మూసివేసిన సంఘటనలు, ప్రజలు సిలిండర్ల కోసం క్యూలలో నిలబడిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం వివరణ ఇచ్చింది. దేశవ్యాప్తంగా సుమారు 98 శాతం ఎల్పీజీ బుకింగ్స్ ఆన్ లైన్ ద్వారానే జరుగుతున్నాయని కేంద్రం తెలిపింది. సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు మళ్లించకుండా 93 శాతం డెలివరీలను అథెంటికేషన్ కోడ్ ద్వారా ధృవీకరిస్తున్నట్లు వివరించింది. హాస్పిటల్స్, పాఠశాలలు వంటి కీలక సంస్థలకు కమర్షియల్ గ్యాస్ సరఫరాలో ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపింది. వలస కార్మికుల కోసం 5 కేజీల ఎల్పీజీ సిలిండర్ల కోటాను డబుల్ చేసినట్లు వెల్లడించింది. దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిల్వలు తగినంతగా ఉన్నాయని కేంద్రం స్పష్టం చేసింది. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సరఫరా నిరంతరం కొనసాగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది.




## బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు

- 22 మంది మృతి.. మరికొంతమంది పరిస్థితి విషమం
- తమిళనాడు విరుదునగర్ జిల్లాలో దుర్ఘటన
- పేలుడు ధాటికి 10 కి.మీ పరిధిలో ప్రకంపనలు
- ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి..
- బాధిత కుటుంబాలకు రాష్ట్రపతి ముర్ము, ప్రధాని సానుభూతి

**నేషనల్ డెస్క్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తమిళనాడులోని విరుదునగర్ జిల్లాలో ఆదివారం జరిగిన బాణసంచా ఫ్యాక్టరీ పేలుడు ఘోర విషాదానికి దారితీసింది. కట్టనార్‌పట్టి ప్రాంతంలోని ప్రైవేటు బాణసంచా తయారీ కర్మాగారంలో సంభవించిన ఈ ప్రమాదంలో 22 మంది కార్మికులు మృతిచెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మధ్యాహ్న సమయంలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించడంతో ఫ్యాక్టరీ పూర్తిగా ధ్వంసమైంది. పేలుడు ధాటికి పరిసర ప్రాంతాలు కంపించిపోయాయి. ప్రకంపనలు దాదాపు 10 కి.మీ దూరం వరకు అనుభవించామని స్థానికులు తెలిపారు. భయాందోళనకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో సుమారు 30 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది, సహాయక దళాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం ముడి పదార్థాల రాపిడి వల్ల మంటలు చెలరేగి పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. క్షణాల్లోనే మంటలు ఫ్యాక్టరీ అంతటా వ్యాపించి భారీ నష్టం కలిగించాయి. కర్మాగారంలో 10కి పైగా గదులు ఉండగా, వాటిలో నిల్వ ఉంచిన పేలుడు పదార్థాలు మంటలకు ఆహుతి కావడంతో పేలుడు తీవ్రత పెరిగింది. ఈ ఘటనలో గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అంచనా వేస్తున్నారు.

**ముఖ్యమంత్రి ఎం కె స్టాలిన్ దిగ్భ్రాంతి**

ఈ విషాద ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం కె స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రులు కే కే ఎస్ ఎస్ ఆర్ రామచంద్రన్, తంగం తెన్నరసులను వెంటనే ఘటనాస్థలికి వెళ్లాలని సూచించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. మరోవైపు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. విరుదునగర్ జిల్లాలో ఇలాంటి ప్రమాదాలు ఇదే మొదటిసారి కాదు. ఇటీవలే వెంబకోట్టై ప్రాంతంలో జరిగిన బాణసంచా ఫ్యాక్టరీ ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మళ్లీ అదే జిల్లాలో ఇంత భారీ స్థాయిలో ప్రమాదం జరగడం స్థానిక ప్రజల్లో భయాందోళనలను కలిగిస్తోంది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. పూర్తి వివరాలు రెస్క్యూ ఆపరేషన్ పూర్తయిన తర్వాతే వెల్లడయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# జాగృతిలో చేరండి

- బూర్జువా పార్టీలను వీడండి
- ఉద్యమకారులంతా ఒక్కతాటిపైకి రావాలి
- ఆదివాసీ హక్కులను హరిస్తున్న కేంద్రం
- పెసా చట్టానికి తూట్లు పొడిస్తే ఊరుకోం..
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- తెలంగాణ జాగృతిలో చేరిన బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు
- కవితను ముఖ్యమంత్రి చేస్తాం : బాపూరావు



**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ప్రజలకు సేవ చేసేందుకు అడ్డంకిగా ఉన్న బూర్జువా పార్టీలను వదిలేసి కొత్త రాజకీయ శక్తిగా రాబోతున్న జాగృతిలో చేరాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. బోథ్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు రాథోడ్ బాపూరావు ఆదివారం తన అనుచరులతో కలిసి తెలంగాణ జాగృతిలో చేరారు. కల్వకుంట్ల కవిత ఆయనకు కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పని చేసిన నాయకులంతా ఇప్పుడు తెలంగాణ అభివృద్ధి కోసం ఒక్కతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. 2007లో కుటుంబంతో సహా తాను బోథ్ కు వెళ్లి అక్కడి ఆదివాసీలు, గిరిజనుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించానని గుర్తు చేసుకున్నారు. వాన పడితే ఆదివాసీ గూడాలు, మన్నెం జ్వర పీడితులతో నిండి ఉండేదని.. ఆ పరిస్థితి నుంచి మార్పు రావాలనే తెలంగాణ సాధించుకోవాలని అందరం ఐక్యంగా ఉద్యమించామని గుర్తు చేశారు. ఏ స్పిరిట్‌తో రాష్ట్ర సాధన కోసం ఉద్యమించామో ఇప్పుడు రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అదే స్ఫూర్తితో పని చేయాల్సి ఉందని అన్నారు.

**కవిత సీఎం కావాలి**

బాపూరావు తెలంగాణ జాగృతి నుంచే బీఆర్ఎస్‌లో చేరి రెండుసార్లు ఎమ్మెల్యే అయ్యారని.. ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేయబోయే పార్టీలో చేరుతున్నారని అన్నారు. కొత్త పార్టీలో చేరడానికి అన్ని జిల్లాల నుంచి నాయకులు ముందుకు వస్తున్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులు జాగృతి పార్టీవైపు చూస్తున్నారని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొత్త పార్టీకి ఆదరణ ఉంటుందన్నారు. సిరిసిల్ల జిల్లా నుంచి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సహా పలువురు నాయకులు జాగృతిలో చేరారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కవిత ముఖ్యమంత్రి కావాలని మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు అన్నారు. కవిత ఇచ్చిన ధైర్యంతోనే ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి రెండుసార్లు ఎమ్మెల్యే అయ్యానని తెలిపారు. పార్టీలోకి మధ్యలో వచ్చిన వాళ్లు మంత్రులు అయ్యారని, తనకు మూడోసారి ఎమ్మెల్యే టికెట్ కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ లో చేరినా తనకు తగిన ప్రాధాన్యత దక్కలేదన్నారు. కవిత కొత్త పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత ఇచ్చోడలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి తన అనుచరులు, కార్యకర్తలను పార్టీలో చేర్పిస్తానని అన్నారు.

**మూలవాసుల సంస్కృతిని అవమానించడమే..**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణనలో మతం కేటగిరిలో ఆదివాసీ అనే కాలమ్ పెట్టలేదని, తో ఆదివాసీలు తామ మతాన్ని సగర్వంగా చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఇది దేశ మూలవాసులైన ఆదివాసీల సంస్కృతిని అవమానించడమేనని మండిపడ్డారు. ఆదివాసీలు తమ మతం చెప్పుకునేలా జనగణనలో ప్రత్యేక కాలమ్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల భాష "కోయతూర్" ను భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్ చేర్చాలని డిమాండ్ చేశారు. దేశంలోని 12 కోట్ల మంది ఆదివాసీలు నిజమైన భారత దేశ సంస్కృతికి ప్రతినిధులని వారి గౌరవాన్ని కాపాడేలా తాము ఏర్పాటు చేయబోయే రాజకీయ పార్టీ ఉంటుందని ప్రకటించారు. సమావేశంలో ఆదివాసీ జేఏసీ ముఖ్య నాయకులు పాడూరి శ్రీనివాస్, పాయం సత్యనారాయణ, మాడవి నర్సింగరావు, వట్టం నారాయణ దొర, రమణాల లక్ష్మయ్య, వజ్జ నర్సింహరావు, కబ్బాక శ్రావణ్ కుమార్, కుర్సంగ వేణు, వరియ శ్రీనివాస్, షడమాకి సంజీవ్, ఆత్రం పైకాజీ, పోదెం భార్గవ, తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్, ఆదివాసీ జాగృతి అధ్యక్షుడు లోకిని రాజు తదితరులు పాల్గొన్నారు.

### జనగణనలో ఆదివాసీల మతం కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలి

జనగణనలో ఆదావాసీల మతం కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఆదివాసీ కానిస్ట్యూషనల్ రైట్స్ అండ్ కల్చరల్ ప్రొటెక్షన్ జేఏసీ జాతీయ అధ్యక్షుడు, ఖమ్మం జెడ్పీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు జాగృతి కార్యాలయంలో కవితతో భేటీ అయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలతో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను చందా లింగయ్య దొర ఈ సందర్భంగా వివరించారు. కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం పెసా చట్టానికి తూట్లు పొడుస్తూ ఆదివాసీల హక్కులను హరిస్తోందని అన్నారు. రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూళ్లలో ఆదివాసీలకు ఉన్న రక్షణలను తొలగిస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో 3 లక్షల మంది ఆదివాసీలను అడవి నుంచి దూరం చేస్తున్నారని, తిరిగి వారికి అడవిలో అన్ని సౌకర్యాలతో కూడిన పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు.



# చిన్నారుల భవిష్యత్తు కోసం ప్రయాణం..
# అంతలోనే ప్రమాదం

- బొలెరో వాహనం..బైక్ ఢీ..ముగ్గురికి తీవ్ర గాయాలు
- సిద్ధన్న మదుగు తండా-తట్టేపల్లి గ్రామాల మధ్య రోడ్డు ప్రమాదం
- మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష రాయించడానికి పిల్లలను బైక్ పై తీసుకెళ్తున్న తండ్రి
- ప్రమాదంలో గాయపడిన తండ్రి సంజీవ్, కూతురు భవాని (10), అన్న కుమారుడు ఆకాష్
- తండ్రి ఎడమ కాలు, కూతురు కుడి కాలు ఫ్యాక్చర్,ఆకాష్ కు స్వల్ప గాయాలు
- బోలేరో ను డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతోనే ప్రమాదం జరిగినట్లు స్థానికుల ఆరోపణ
- బొలెరో వాహనం డ్రైవర్ పై కేసు నమోదు..దర్యాప్తు ప్రారంభం
- పెద్దేముల్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్





**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:**

చిన్నారుల భవిష్యత్తు కోసం మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు తీసుకెళ్తున్న తండ్రికి మార్గమధ్యలో రోడ్డు ప్రమాదం జరిగి విషాదకర పరిస్థితి నెలకొంది.వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండల పరిధిలోని సిద్దన్నమదుగు తండా తట్టేపల్లి గ్రామాల మధ్యలో ఈ ప్రమాద ఘటన చోటుచేసుకుంది.పెద్దేముల్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం..వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన చింతల్ సంజీవ 5వ తరగతి చదువుతున్న తన కుమార్తె భవాని(10) ని,అలాగే తన అన్న కుమారుడు ఆకాష్(7వ తరగతి)లతో కలిసి మండల పరిధిలోని గొట్లపల్లి మోడల్ స్కూల్ లో జరుగుతున్న ప్రవేశ పరీక్షకు వెళ్లేందుకు మోటార్ సైకిల్ పై బండమీదిపల్లి గ్రామం నుండి బయలుదేరాడు. అయితే సిద్దన్నమదుగు తండా-తట్టేపల్లి గ్రామాల మధ్యకు చేరుకాగానే ఎదురుగా వస్తున్న ఓమ్లా నాయక్ తండాకు చెందిన బొలెరో వాహనం అధిక వేగంతో,అజాగ్రత్తగా వచ్చి వారి బైక్‌ను ఢీకొట్టింది .ఈ ప్రమాదంలో తండ్రి సంజీవకు ఎడమ కాలుకు తీవ్రమైన గాయం కాగా,చిన్నారి భవానికి కుడి కాలుకు ఫ్యాక్చర్ అయింది.పరీక్ష రాయాలని ఆశతో వెళ్తున్న చిన్నారి రోడ్డు ప్రమాదంలో గాయపడటం స్థానికులను కలిచి వేసింది.ఆకాష్ మాత్రం స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డాడు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన వారిని తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం వారు చికిత్స పొందుతున్నారు.ఇదిలా ఉంటే ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనం డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పెద్దేముల్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్ తెలిపారు.

**భవిష్యత్తు కోసం ప్రయాణం... ప్రమాదంతో ఆగిపోయిన అడుగులు**

పిల్లల చదువుల కోసం ఆశతో బయలుదేరిన కుటుంబానికి ఇలా ప్రమాదం జరగడం స్థానికులను కలచివేస్తోంది.అతి వేగం, అజాగ్రత్త,నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**జాగ్రత్తలే ప్రాణరక్షణ**

గ్రామీణ ప్రాంతాల్లో అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు.

## 100 ఏళ్ల రహదారి తవ్వేసి
# గేట్ వేశాడు



- 60 మంది రైతుల జీవనాడిని నరికేసిన అమానుషం
- ప్రభుత్వ భూమి కబ్జా ఆరోపణలు... అధికారుల మౌనం పై కాస్లాబాద్‌లో ఆగ్రహ జ్వాలలు
- గ్రామ సర్పంచ్ మధురవేణి మోహన్

**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని కాస్లాబాద్ గ్రామంలో భూమి వివాదం తీవ్రరూపం దాల్చి రైతుల్లో తీవ్ర ఆవేదన, ఆగ్రహాన్ని రగిలిస్తోంది. అమరేందర్ రెడ్డి అనే వ్యక్తి సుమారు 25 సంవత్సరాల క్రితం 150 ఎకరాల భూమిని కొనుగోలు చేసినప్పటికీ, గత 5 సంవత్సరాలుగా గేట్ ఏర్పాటు చేసి సుమారు 60 మంది రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు.గత 5 సంవత్సరాల కాలంలో మూడుసార్లు మండల సర్వేయర్లు వచ్చి భూమి సర్వే నిర్వహించినప్పటికీ, రైతులకు న్యాయం జరగలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ పేరుతో భూమిని స్వాధీనం చేసుకుని మామిడి తోట ఏర్పాటు చేయడం ద్వారా రైతుల హక్కులను కాలరాస్తున్నాడని ఆరోపిస్తున్నారు.అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, గత 100 సంవత్సరాలుగా టేకులపల్లి మల్లన్న దేవాలయం వరకు ఉన్న పాత రహదారిని తవ్వేసి గేట్ వేసి మూసివేయడం వల్ల రైతులు తమ పొలాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది.ఈ చర్యతో రైతుల జీవనోపాధి దెబ్బతింటుందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇంకా, గేట్ పరిధిలో సుమారు 30 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా అక్రమంగా కబ్జా చేసి మామిడి తోటగా మార్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై రైతులు ఈరోజు కాస్లాబాద్ గ్రామ సర్పంచ్ సంద్ర మధురవేణి మోహన్‌ను కలిసి తమ గోడును వినిపించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..“గ్రామ రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని వెంటనే అరికట్టాలి. ప్రభుత్వ భూమి కబ్జాను తొలగించి, పాత రహదారిని పునరుద్ధరించాలి. అధికారులు వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలి” అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**రైతుల హెచ్చరిక:**

సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని రైతులు హెచ్చరిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి న్యాయం చేయకపోతే పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారే అవకాశం ఉందని గ్రామ ప్రజలు స్పష్టం చేస్తున్నారు.



# సూచిక బోర్డులు లేక ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

- నత్త నడకగా డివైడర్ పనులు, ప్రమాదంగా ఉన్న రోడ్డు
- రోడ్డు వెడల్పు కార్యక్రమంలో పొంచి ఉన్న ప్రమాదం

**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:**

రోడ్డు డివైడర్ అనేది రహదారిపై వ్యతిరేక దిశలలో ప్రయాణించే వాహనాలను వేరు చేయడానికి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు మరియు ప్రమాదాలను నివారించడానికి నిర్మించే భౌతిక అడ్డంకి. ఇవి ప్రధానంగా కాంక్రీటు, ప్లాస్టిక్ లేదా మెటల్‌తో తయారు చేయబడి, రాత్రి వేళల్లో కనిపించేలా రిఫ్లెక్టివ్ పెయింట్‌తో ఉంటాయి. ఇవి హైవేలు, పట్టణ రోడ్లలో భద్రతను పెంచుతాయి.

**ఆదిమరిస్తే అంతే సంగతులు...!**

గత నాలుగు నెలల నుండి రోడ్డు పనులు జరుగుతున్నాయి.పాలేరు గ్రామంలో ప్రతి శుక్రవారం సంత రద్దీగా ఉండే ప్రాంతంలో రోడ్డు వెడల్పు చేసే కార్యక్రమం మొదలైనది కానీ ఆ వెడల్పు కార్యక్రమం నత్తనడకలో నడుస్తున్నది. గత కొద్ది రోజులుగా రోడ్డుకు రెండు వైపులా తవ్వకాలు చేపట్టి కంకర పోసి వదిలేసినారు వాహనదారులకు ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది రోడ్డు నడి మధ్యలో డివైడర్ పని మొదలై గత మూడు నెలలు కావస్తుంది ఆ డివైడర్ కి ప్రమాదకరమైన సూచికల బోర్డు పెట్టలేదు సరేనా నిర్మాణం జరగక వాహనదారులు చీకటి పడితే నరకం చూస్తున్నారు కాంట్రాక్టు నిర్లక్ష్యందామా లేక ప్రభుత్వ అలసత్వ మందమా ప్రజలు ప్రయాణికులు ఏమైతే మాకెందుకులే అని నిర్లక్ష్యం వైఖరిని విడనాడి రోడ్డు డివైడర్ పై ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని,దీంతో ఈ రోడ్లపై ప్రయాణించే వారు నిత్యం ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణాలు చేయాల్సి వస్తుందని,బోర్డు నిర్మించాలి అని వాహనదారులు ప్రయాణికులు ప్రజలు రోడ్డు పనిని పూర్తి చేయాలని కోరుతున్నారు.




# ఇమామ్, మౌజన్లు మసీదు కమిటీ పత్రాలు సమర్పించాలి

**ఉమ్మడి జిల్లాల మైనార్టీ సంక్షేమాధికారి సయ్యద్ సబిహా పర్వీన్**



**కర్నూల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** రాష్ట్ర వక్స్ బోర్డ్ కార్య నిర్వహణాధికారి,విజయవాడ వారి ఆదేశాల మేరకు నంద్యాల,కర్నూలు జిల్లాలలో ప్రభుత్వం ద్వారా గౌరవ వేతనం పొందుతున్న. మసీదు ఇమామ్, మౌజన్ లకు వారి యొక్క గౌరవ వేతనం తదుపరి పొందాలనుకుంటే ,ఆ సంబంధిత మసీదు కమిటీ ప్రెసిడెంట్ లేక ముత్తవలి (ధర్మకర్త) ఎవరయితే ఉన్నారో వారు మసీదుకు సంబంధించిన పత్రాలను 30/04/2026 తేదీ లోపల జిల్లా వక్స్ బోర్డు వారి కార్యాలయంలో సమర్పించవలెనని కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాల మైనారిటీల సంక్షేమాధికారి,సయ్యద్ సబిహా పర్వీన్ ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. మసీదుకు సంబంధించిన డాక్యుమెంట్ పత్రాలు సమర్పించని యెడల వారి యొక్క మసీదుకు వచ్చే గౌరవ వేతనం నిలిపివేయబడుతుందనీ ఆమె పేర్కొన్నారు. కావున మసీదు రిజిస్ట్రేషన్ కొరకు మసీదు కార్యాలయంలో ఖచ్చితంగా సంబంధించిన స్థలం పత్రాలను వక్స్ బోర్డు వారికి సమర్పించవలెనని ఈ సందర్భంగా సయిదా సబిహ పర్వీన్ పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు నంద్యాల వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ ఇమ్రాన్, సెల్ నెంబర్ 8520974482 ను సంప్రదించాలని కోరారు.



# చరిత్రపుటల్లో కాంగ్రెస్ పార్టీ ద్రోహిగ మిగిలిపోయింది

- బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కల్లూరి బజరంగ్
- మహిళ బిల్లును వ్యతిరేకించిన ఇండియా కూటమీలపై నిరసన జ్వాలలు
- పొతంగల్లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** చట్టసభలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్,ఇండియా కూటమీ వారు కుట్రపూరితంగా ఆపడం అనేది ప్రజాస్వా మ్యంలో ఇదోక చీకటి రోజుగా పరిగణించబడుతు చరిత్ర పుటల్లో కాంగ్రెస్ పార్టీ ద్రోహిగా మిగిలిపోయిందని పొతంగల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కల్లూరి బజరంగ్ హన్మండ్లు పేర్కొన్నారు.శనివారం పోతంగల్ మండల కేంద్రంలో మండ ల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మహిళా బిల్లు విరిగిపోయే వి ధంగా వ్యవహరించి మహిళలకు అవమానపరిచిన కాంగ్రెస్ ఇండియా కూటమిలకు వ్యతిరేకంగా నిరసనలు తెలియజే శారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లతో మహిళా బిల్లు అమలుకు,మహిళల అభ్యున్నతికి బాటలు వేస్తుంటే కాంగ్రెస్,ఇండికూటమి కుట్రపూరితంగా ఆ బిల్లును అడ్డుకొని తమ మహిళా వ్యతిరేకతను బట్టబయ లు చేశారు.కాంగ్రెస్ పార్టీ దృష్టిలో మహిళలంటే ఇందిరా గాంధీ, సోనియా గాంధీ,ప్రియాంక గాంధీ లేనా అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ బిల్లు సాకుతో ఎక్కడ మహిళలు చట్ట సభ ల్లోకి అడుగుపెట్టి బిజెపికి క్రెడిట్ ఇస్తారో అన్న అక్కసుతో ఈ బిల్లు నిలిపివేయడంతో యావత్ మహిళా లోకానికి వారి హక్కులకు జరిగిన ఘోరా అవమానానికి యావత్ భారత దేశం నేడు చింతిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మక్కయ్య,ప్రకాష్ పటేల్,పబ్బ శేఖర్,గంగాధర్ పటేల్ (ఠాక్రే),సుధాకర్ గౌడ్,విజయ్, నాగయ్య,లక్ష్మణ్ పటేల్,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ మహాత్మా బసవేశ్వర స్వామి
# విగ్రహ ఆవిష్కరణ

- కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి
- ఆధ్యాత్మిక గురువులు,ప్రముఖులు

**కంగ్టి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని చప్త (కె) గ్రామంలో ఈరోజు శ్రీ మహాత్మా బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరై, విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో సమానత్వం, సోదరభావం కోసం కృషి చేసిన మహనీయుడు జగజ్యోతి బసవేశ్వరులని కొనియాడారు. బసవన్న చూపిన మార్గం నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఇలాంటి భక్తి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఐకమత్యం పెంపొందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు.పలువురు రాజ్యకీయ నాయకులు ఆధ్యాత్మిక గురువులు భక్తులు హాజరైనారు అదేవిధంగా గ్రామానికి చెందిన సర్పంచ్ శివాజీ పాటిల్ ఉప సర్పంచ్ మోహన్ శ్రీనివాస్ పాటిల్ కాంగ్రెస్ నాయకులు,మాణిక్ పాటిల్,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు,బసవ సేవా సమితి సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.







# రాత్రి గస్తీలో పట్టుబడిన ఇసుక ట్రాక్టర్

చైతన్య నగర్ గ్రామ శివారులో ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్,
ఇతర పోలీసు సిబ్బంది గస్తీ డ్యూటీ
ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్
ట్రాక్టర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన స్థానిక పోలీసులు
కేసు నమోదు..దర్యాప్తు ప్రారంభం .. పెద్దేముల్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్

**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:**
ఇసుక అక్రమ రవాణా పై నిరంతరం నిఘా ఉంచి ఎప్పటికప్పుడు చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటున్నామని పెద్దేముల్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చైతన్య నగర్ గ్రామ శివారులో తెల్లవారుజామున ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్ ను సీజ్ చేసి కేసు నమోదు చేశారు.పెద్దేముల్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం... పెద్దేముల్ మండల పరిధిలోని చైతన్య నగర్ గ్రామ శివారులో ఆదివారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో పెద్దేముల్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్, ఇతర పోలీసు సిబ్బంది బీట్ డ్యూటీ నిర్వహిస్తున్నారు.బీట్ డ్యూటీ లో భాగంగా అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను గుర్తించారు. వెంటనే స్పందించిన పోలీసులు ఆ ట్రాక్టర్ ను వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా,సరైన పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు నిర్ధారించారు. దీంతో ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ ఘటనకు సంబంధించి సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్ తెలిపారు.మండలంలో అక్రమ ఇసుక రవాణాపై నిరంతర నిఘా పెట్టడం జరిగిందని, ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్ట రీత్యా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.


## మహాత్మా బసవేశ్వరుని బాటలో నడవాలి: ఎమ్మెల్యే సంజీవరెడ్డి

చాప్ట గ్రామంలో బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ..
ఘనంగా జయంతి వేడుకలు

**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:**
ప్రతి ఒక్కరూ మహాత్మా బసవేశ్వరుని అడుగుజాడల్లో నడవాలని నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం కంటి మండలంలోని చాప్ట గ్రామంలో మహాత్మా బసవేశ్వరుని విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.మహాత్మా బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..మహాత్మా బసవేశ్వరుడు సమాజంలో సమానత్వాన్ని ప్రబోధించిన మహానుభావుడని అన్నారు.కుల,మత భేదాలు లేకుండా అందరూ సమానమనే భావనను ఆయన ప్రసారం చేశారని గుర్తుచేశారు.సమానత్వం,సామాజిక న్యాయం అనే సిద్ధాంతాలే నేటి రాజ్యాంగానికి బాటలు వేసాయని తెలిపారు. యువత ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, విజయపాల్ రెడ్డి,నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ షేట్కర్,బీజేపీ అధికార ప్రతినిధి సంగప్ప,గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.







## నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేరుస్తాం: చైర్మన్ నాగేష్ శెట్కార్

**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నిరుపేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్ తెలిపారు.ఆదివారం పట్టణంలోని 7వ వార్డ్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, త్వరలో రెండవ విడత ఇళ్ల పంపిణీ చేపడతామని వెల్లడించారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు సాయిలు పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## సంకిరేణిపల్లిలో కార్డెన్ అండ్ సెర్చ్

నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్: నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరణ్ ఆదేశాల మేరకు రూరల్ సిఐ టి.సుబ్రహ్మణ్యం సూచనలు అనుసరించి ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని సంకిరేనిపల్లి గ్రామంలో కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అనంతరం సంకిరేణి పల్లె గ్రామానికి చెందిన చిన్న నరసింహులు వద్ద 20 మెక్‌డోవెల్స్ క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు నమోదు చేసి గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి గ్రామ ప్రజలు సైబర్ నేరాలు,బాల్య వివాహాలు, మహిళల రక్షణ హక్కులు, శక్తి యాప్ వినియోగం, హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముచ్చుమరి స్టేషన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర మంత్రిని కలిసిన ఎమ్మెల్యే గిత్త

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకమైన పొలిట్ బ్యూరో గా నియమితులైన సందర్భంగా ఆదివారం రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు,పెట్టుబడుల శాఖ మంత్రివర్యులుబీసీ జనార్దన్ రెడ్డిని ఆదివారం బనగానపల్లెలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రైవేటు వ్యక్తుల వద్ద నుండి మద్యం కొనుగోలు చేసిన ప్రభుత్వ నిర్ణయించిన ఎంఆర్పి ధరలకు అధికంగా విక్రయాలు జరిపితే ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు తీసుకోక తప్పదని కర్నూలు జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ శ్రీదేవి ఆదేశాల మేరకు,నంద్యాల జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ సూచనల మేరకు ఆదివారం మద్యం దుకాణాలలో నందికొట్కూర్ ఎక్స్చేంజ్ సిఐ రామాంజనేయులు పర్యవేక్షణలోతనిఖీ.



ఆదివారం మిడ్తూరు,పగిడ్యాల మరియు నందికొట్కూరు రూరల్ బ్రాహ్మణకొట్కూరు మద్యం దుకాణం తనిఖీ నిర్వహించడం జరిగింది.మద్యం దుకాణానికి చెందినదా కాదా కల్తీ మధ్యమ కనుక్కోవడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా తనిఖీ నిర్వహించడంతో పాటు దుకాణంలో ఉన్న మద్యం శాంపిల్ సేకరించి వాటిని పరీక్ష నిమిత్తం కర్నూలు ల్యాబ్ కు పంపించే నిమిత్తం సేకరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు మాట్లాడుతూ..మద్యం దుకాణాలు ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటలకు మూసి వేయవలెను అదేవిధంగాబార్ అండ్ రెస్టారెంట్ ఉదయం 10:00 గంటలకు తెరిచి, అర్ధరాత్రి 12:00 మూసేలాగా చర్యల కొరకు ఎక్సైజ్ ఐలో ఎక్సైజ్ సిబ్బంది పర్యవేక్షించి కఠిన చర్యలు తీసుకోక తప్పదు అన్నారు.ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా స్కానింగ్ చేసి ఎంఆర్పి ధరలకు విక్రయించలి బార్ అండ్ రెస్టారెంట్ల ఆదేశించారు. ముఖ్యంగా ప్రైవేట్ వ్యక్తుల వద్ద కొనుగోలు చేసిన అధిక ధరకు విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.ఈ తనిఖీ లలో ఎక్సైజ్ ఎ.ఐలు,జాఫరుల్లా, భాష్యం శ్రీనివాసులు హెడ్ కానిస్టేబుళ్లు శంకర్ నాయక్,కుమారి ,కానిస్టేబుళ్ళు శివన్న,సుధీర్,మధుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.